W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

13-4-2026





## శుభకార్యాల్లో సందడి చేసిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని పులిగిళ్ళ నర్సక్క పల్లి గ్రామాల్లో పర్యటించిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పలు శుభకార్యాల్లో పాల్గొని సందడి చేశారు. ఎక్కడికి వెళ్లినా ఆయనకు ఆత్మీయ పలకరింపులతో పాటు ఘన సన్మానాలు.

04




### గుండేటి నరేందర్ కుమార్ సేవలకు..

# రాష్ట్రస్థాయి పురస్కారం

**ఎఎన్ఎన్ మహా అవార్డు అందుకున్న బెస్ట్ లీడర్**

**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి జూపల్లి అభినందనలు**

హైదరాబాదు సోమాజిగూడలోని కత్రియా హోటల్ లో శనివారం సాయంత్రం నిర్వహించిన ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఏఎన్ఎన్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ కంది రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఇందులో రాష్ట్రం నలుమూలల నుండి పేరుపొందిన ప్రముఖ వైద్య నిపుణులు, అలాగే రాజకీయవేత్తలు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. - మహా వరంగల్ బ్యూరో




## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి 31వ డివిజన్ పరిధిలోని శాయంపేట, సుభాష్ వీధిలో సైడ్ డ్రైన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## కాళోజీ కళాక్షేత్రంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం సోమవారం నేడు ప్రారంభం కానుంది. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులు గా పాల్గొంటారు.







## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

రోడ్డుప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రమాదా లను తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్- అలైవ్ 2026 కార్యక్రమాన్ని ఈ నెల 13 వ తేదీ నుండి 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మాటల్లో కాదు అభివృద్ధి చేసి చూపిస్తాం
- భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 31వ డివిజన్ పరిధిలోని శాయంపేట, సుభాష్ వీధిలో సైడ్ డ్రైన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం కలిగిన శాయంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత పదేళ్లలో స్థానిక ప్రజలను పట్టించుకోని నాయకులను చూసిన ప్రజలు, ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలోనే ఈ ప్రాంతాన్ని దాదాపు 50 సార్లు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో కొత్త రోడ్లు నిర్మించడంతో అవి మోడల్ కాలనీలుగా మారాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం, స్థానిక నాయకత్వ ఐక్యతతో సమిష్టి కృషి ఫలితంగా వరంగల్ నగరం రూపురేఖలు మారుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని నమ్మకం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతిపక్షాల పై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నప్పటికీ, కొందరు ప్రతిపక్ష నాయకులు వాటిని తమ కృషిగా ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు





పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఎందుకు విఫలమయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలో గత ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. అదేవిధంగా నగరంలో భూకబ్జా సమస్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు.తమ పార్టీకి చెందిన వారైనా, తమ పేరును ఉపయోగించుకొని అవకతవకలకు పాల్పడిన వారైనా కఠిన చర్యలు తప్పవని, అలాంటి విషయాలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు సత్తు రమేష్, వేణు, రాజు, రమేష్ యాదవ్, సురేష్,కృష్ణ,ఇంజినీరింగ్ అధికారులు ఈఈ రవి కుమార్, డీఈ శ్రీకాంత్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రారంభం

**పాల్గొననున్న పోలీస్ కమిషనర్, కలెక్టర్లు ప్రజాప్రతినిధులు**





**హనుమకొండ, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం సోమవారం నేడు ప్రారంభం కానుంది. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులు గా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను డిసిపి సెంట్రల్ జోన్ ధార కవిత, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు నరసింహారావు, సత్యనారాయణ తదితర అధికారులు ఆదివారం ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యంగా ఈ "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని వివిధ వర్గాల ప్రజలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు ఇతర వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# గుండేటి నరేందర్ కుమార్ సేవలకు.. రాష్ట్రస్థాయి పురస్కారం

**ఏఎన్ఎన్ మహా అవార్డు అందుకున్న బెస్ట్ లీడర్**

**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి జూపల్లి అభినందనలు**



**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాదు సోమాజిగూడ లోని క్షత్రియా హోటల్ లో శనివారం సాయంత్రం నిర్వహించిన ఏఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఏఎన్ఎన్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, సీఈఓ కంది రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఇందులో రాష్ట్రం నలుమూలల నుండి పేరుపొందిన ప్రముఖ వైద్య నిపుణులు, అలాగే రాజకీయవేత్తలు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేశారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి మూడుసార్లు కార్పొరేటర్ గా గెలిచి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తూనే ముఖ్యంగా కరోనా సమయంలో తన సొంత డబ్బులతో అన్నదానాలు, కరోనా సోకిన వారికి వ్యాక్సినేషన్ అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. అంతేకాకుండా వ్యాపార రంగంలోనూ తన ఉనికిని చాటుకుంటూనే పేద ప్రజలకు నూతన వస్త్రాలు బహుకరించడం తోపాటు మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన చేసిన సేవలను గుర్తించి ఏఎన్ఎన్ మహా చానల్ వారు 2026 ఉత్తమ సేవా పురస్కారం తోపాటు డైనమిక్ పొలిటీషియన్ అవార్డును చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, సీఈవో రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా అందించి ఘనంగా సత్కరించారు. ఏఎన్ఎన్ మహా అవార్డు అందుకున్న 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు, మార్త ఆంజనేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజయ్యను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా దామెర మండలం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోల్కొండ రాజయ్య వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హనుమకొండలోని రోహిణి హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసీసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి రాజయ్య గారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్న ఇనగాల, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. రాజయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





# శుభకార్యాల్లో సందడి చేసిన డిసిసి అధ్యక్షులు ఇనగాల

## ఇనగాలకు ఆత్మీయ పలకరింపులు సన్మానాలు





**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని పులిగిళ్ళ నర్సక్క పల్లి గ్రామాల్లో పర్యటించిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పలు శుభకార్యాల్లో పాల్గొని సందడి చేశారు. ఎక్కడికి వెళ్లినా ఆయనకు ఆత్మీయ పలకరింపుల తో పాటు ఘన సన్మానాలు. ముందుగా పులిగిళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డెంగు ప్రవీణ్ నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ మహోత్సవానికి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహాన్ని సందర్శించి, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తలగంప రవి కుమార్ నివాసం లో జరిగిన వారి కుమార్తె సారీ ఫంక్షన్ అలాగే కుమారుని దోతి ఫంక్షన్ వేడుకలకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించి, రవి కుమార్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తల ఇళ్లలో జరిగే వేడుకల్లో పాల్గొన డం సంతోషంగా ఉందని, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగు తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధుల తో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

## మహబూబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

## అరైవ్-అలైవ్ 2026 కార్యక్రమాలను విజయవంతం చేయాలి



**మహా వరంగల్ బ్యూరో:** రోడ్డుప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రమాదా లను తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్-అలైవ్ 2026 కార్యక్రమాన్ని ఈ నెల 13 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో భాగం గా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసు కుంటున్నామని, ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, అప్రమత్తత వంటి అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడింగ్ వంటి ఉల్లంఘనల పై ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు, యువత, వాహనదారులు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ , ఐపీఎస్ ఓ ప్రకటనలో కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ ఎన్డీఏ, ఎన్ఏ,సిడిఎస్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ రవి

**హనుమకొండ మహా:** యూపీఎస్సీ ద్వారా నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ( ఎన్డీఏ ), నావల్ అకాడమీ (ఎన్ ఏ ), కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ( సిడిఎస్ )-2026 పరీక్షలు జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షలు నిర్వహించగా, పింగిలి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో కమాండ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్ష జరిగింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో యూపిఎస్సి ద్వారా నిర్వహించిన పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును, ఏర్పాట్లను పరిశీలించారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 30 గంటల వరకు నిర్వహించిన రెండు పరీక్ష కేంద్రాలలో 754 మంది అభ్యర్థులకు గాను మొదటి పరీక్షలో 517 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా మధ్యాహ్నం 2 నుండి 4 30వరకు నిర్వహించిన రెండో పేపర్ పరీక్షకు 471 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పింగిలి కళాశాలలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు నిర్వహించిన సిడిఎస్ పరీక్ష ఫస్ట్ సెషన్ కు 209 మందికి గాను 84 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. మధ్యాహ్నం 12 30 నుండి 2 30 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్ పరీక్షకు 88 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. నాలుగు నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించిన మూడో సెషన్ పరీక్షకు 103 మంది అభ్యర్థులకు గాను 40 మంది పరీక్ష రాశారని అధికారులు వెల్లడించారు.